ప్రక్రియల్లో ఆయనకు పట్టు ఉంది.

# నీటి వినియోగంపై ఐఐటి-హెచ్‌లో పరిశోధనలు


ప్రొఫెసర్ చంద్రశేఖరం, విద్యార్థి కోటేశ్వరరావు

కంది, జూలై 18: హైదరాబాద్ మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోని నీటి నమూనాలపై ఐఐటి-హైదరాబాద్ శాస్త్రవేత్తలు పరిశోధనలు జరిపారు. ఐఐటిహెచ్ సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ చంద్రశేఖరం ఈ పరిశోధనకు నాయకత్వం వహించారు. వ్యవసాయంలో 70 శాతం నీటిని వినియోగిస్తుండగా.. పట్టణ ప్రాంతాల్లో భౌతిక నీటి కంటే 20 రెట్లు ఎక్కువ ఉపయోగిస్తున్నారని వారు తెలిపారు. ప్రపంచంలో అత్యధిక నీటి జాడలు విస్తరించి ఉన్నాయన్నారు. పట్టణ ప్రాంత ప్రజలు తీసుకునే నీటిలో 96 శాతం ఆహారం ద్వారానే వినియోగిస్తున్నారన్నారు. కేవలం నాలుగు శాతం నీటిని మాత్రమే నేరుగా తీసుకుంటున్నారని ఆయన వివరించారు. జనాభా పెరుగుదల కారణంగా 1980 నుంచి ఏడాదికి 1 శాతం మేర నీటి వినియోగం పెరుగుతోందన్నారు. ప్రపంచంలో ప్రతి సంవత్సరం నాలుగు మిలియన్ల ప్రజలు తీవ్రమైన నీటికొరత ఎదుర్కొంటున్నారని అన్నారు.